క్లుప్తంగా

రేణుకా ఎల్లమ్మ ఆలయానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్ గ్రామంలో ఆదివారం రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధికి, నూతన ఆలయాల నిర్మాణానికి, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ సోమ ప్రభాకర్, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, నాయకులు జాజాల జగన్‌రావు, చంద్రశేఖర్‌గౌడ్, దేవదాస్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భీమన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



ఎమ్మెల్సీని సన్మానిస్తున్న నాయకులు

రాయికల్: పట్టణంలోని భీమన్న ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జాతర ఉత్సవాలు



ఆలయంలో ప్రత్యేక పూజలు

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి, పోతారం, కలిగోట గ్రామాల్లో శ్రీలక్ష్మీనృసింహస్వామి జాతర ఉత్సవాలు ఆదివారం భక్త జనసందడిలో ఘనంగా జరిగాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. తాండ్ర్యాలలో జరిగిన జాతర ఉత్సవాలకు సుమారు 15 వేల మంది భక్తులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సంత్ రవిదాస్ జయంతి



పూజల్లో పాల్గొన్న మోచీ కులస్తులు

మెట్‌పల్లి: మోచీల కుల దైవం శ్రీసంత్ గురు రవిదాస్ జయంతి పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంఘం భవనంలో ప్రత్యేక పూజలు చేశారు. సంఘం అధ్యక్షుడు బైరి భూమయ్య, బైరి రాము, సాయిచందు, కొండ్లెపు శ్రీనివాస్, దశరథం, నారాయణ, అంజయ్య, రాజేశ్వర్, గోపి, సంజీవ్, నరేశ్, రామరాజ్, రమేశ్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న నాయకులు

వెల్గటూర్: క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, జెడ్పీటీసీ సుధారాణి అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో వెల్గటూర్–రాజక్కపల్లి గ్రామాల యూత్ ఆధ్వర్యంలో దొరిశెట్టి వెంకటయ్య సహకారంతో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. సర్పంచ్ మేరుగు మురళిగౌడ్, రాజక్కపల్లి సర్పంచ్ బోడకుంటి రమేశ్, కోఆప్షన్ సభ్యులు రియాజ్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది

జగిత్యాలరూరల్: క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని బీజేపీ నియోజకవర్గ నాయకులు రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామంలో మొర్రి విజయ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటమిని సమానంగా తీసుకుని గెలుపే లక్ష్యంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా ఉంటుందన్నారు.

బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేదెన్నడో?

- ఆరేళ్ల క్రితం ప్రారంభం.. అంతలోనే ఆగిన పనులు
- వాగులో రాకపోకలకు అవస్థలు పడుతున్న ప్రజలు
- తిప్పలు పడుతున్న మోడల్ స్కూల్, ఇంటర్ విద్యార్థులు



సిరికొండ–తక్కళ్లపెల్లి వాగులో అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మాణం

కథలాపూర్: అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి ఆర్భాటంగా ప్రారంభోత్సవాలు చేస్తున్నప్పటికీ ఏళ్ల తరబడి ఆ పనులు పూర్తికాకపోవడంతో ప్రజాప్రతినిధుల, అధికారుల తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు నిదర్శనం కథలాపూర్ మండలంలోని సిరికొండ–తక్కళ్లపెల్లి గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణమే. రెండు గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి నిధులు మంజూరుతోపాటు పనులు ప్రారంభించి ఆరేళ్లు గడుస్తున్నప్పటికీ ఇంకా అసంపూర్తిగా దర్శనమిస్తోంది. పనులు ఆలస్యంగా ప్రారంభించిన కాంట్రాక్టర్.. మధ్యలోనే పనులను ఆపేశారు. దీంతో రాకపోకలకు రెండు గ్రామాల ప్రజలు తీవ్ర తిప్పలు పడుతున్నారు. సకాలంలో బ్రిడ్జి పనులు పూర్తయితే సమస్య తీరుతుందని ప్రజలు అంటున్నారు.

రూ.6కోట్లతో బ్రిడ్జి పనులు..

సిరికొండ–తక్కళ్లపెల్లి గ్రామాల మధ్య వాగు ఉండటంతో తక్కళ్లపెల్లి గ్రామస్తులు కథలాపూర్ మండల కేంద్రానికి చేరుకోవాలంటే అనేక ఏళ్లుగా అష్టకష్టాలు పడుతున్నారని భావించి ఆరేళ్ల క్రితం బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం రూ.6కోట్ల నిధులు మంజూరు చేసింది. 2016 అక్టోబర్‌లో పనులు ప్రారంభించారు. ఇప్పటికీ బ్రిడ్జి పనులు పూర్తికాకపోవడం అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు మండిపడుతున్నారు. ఫలితంగా తక్కళ్లపెల్లి గ్రామస్తులు వాగులో నుంచి మండల కార్యాలయాలకు వెళ్లాలంటే అనేక తిప్పలు పడుతున్నారు. కథలాపూర్ మోడల్‌స్కూల్‌లో చదివే విద్యార్థులు, ఇంటర్ చదివే తక్కళ్లపెల్లి విద్యార్థులకు సైతం తిప్పలు తప్పడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. పనులు సకాలంలో పూర్తిచేస్తే ఇప్పటికీ బ్రిడ్జి పనులు పూర్తయ్యేవని రెండు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

పనుల్లో పురోగతి కరువు..

సిరికొండ–తక్కళ్లపెల్లి గ్రామాల మధ్య వాగులో బ్రిడ్జి నిర్మాణం పరిశీలించిన అధికార పార్టీ నేతలు గతేడాది దసరా నాటికి పనులు పునః ప్రారంభించి త్వరగా పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ పనులు పునఃప్రారంభం కాకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనులపై నిర్లక్ష్యం చేయడంలో ఆంతర్యమేంటని రెండు గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇకనైనా అధికారులు చొరవ చూపి బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని సిరికొండ, తక్కళ్లపెల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

వారంరోజుల్లో పనులు ప్రారంభిస్తాం

సిరికొండ–తక్కళ్లపెల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు వారంరోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. పనులు త్వరగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించాం. అందుకు కాంట్రాక్టర్ అంగీకరించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయిస్తాం.

– వెంకటరమణ, ఆర్‌అండ్‌బీ, డీఈ, మెట్‌పల్లి

పనులు పూర్తి చేయించాలి



బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైతే ఏళ్లనాటి సమస్య తీరిందని సంబరపడ్డాం. పనులు జాప్యం చేయడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పనులను పరిశీలించిన నాయకులు ఇప్పుడు, అప్పుడు ప్రారంభిస్తామని వాయిదాలతో నెట్టుకు రావడం దారుణం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పనులు పూర్తి చేయించాలి.

– కోట శంకర్, తక్కళ్లపెల్లి

ఏళ్ల తరబడి నిర్లక్ష్యం



వాగుపై బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలి. నిధులు మంజూరైనా వాటికి ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేయడం పాలకులకు తగదు. ప్రజలకు అవసరమైన పనులకు నిధులు మంజూరు చేయించడం, వాటిని సకాలంలో పూర్తి చేయించడం ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించాలి. వర్షాకాలంలోపు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించాలి.

– తెడ్డు శేఖర్, సిరికొండ, బీఎస్పీ మండల కన్వీనర్

వైభవంగా మల్లికార్జునస్వామి కల్యాణం



ఇబ్రహీంపట్నం: ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు



మల్లాపూర్: నైవేద్యం సమర్పిస్తున్న గ్రామస్తులు



కథలాపూర్: బోనాల ఊరేగింపులో భక్తులు



మల్లాపూర్: ఆలయంలో బోనాలతో ప్రదక్షిణలు



మల్లాపూర్: మల్లన్నగుట్టపై మల్లికార్జున కల్యాణం

ఇబ్రహీంపట్నం: మండలంలోని కొజన్‌కొత్తూర్, కేశాపూర్ గ్రామాల్లో ఆదివారం మల్లికార్జునస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామశివారులోని వీరన్న గుట్ట నుంచి వీరన్నస్వామిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి అర్చకులు రొట్టె కిషన్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. అనంతరం జాతర ఉత్సవాలు ప్రారంభించారు. సర్పంచులు ఆవుల మహేశ్, దాసరి పోశెట్టి, నాయకులు భూమేశ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రత్నాపూర్‌లో..

మల్లాపూర్: మండలంలోని రత్నాపూర్‌లో ఆదివారం శ్రీమల్లికార్జునస్వామి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మల్లన్నస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

బోనాల జాతర

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేటలో ఆదివారం మల్లిఖార్జునస్వామి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఉదయం పట్నం ముగ్గు వేసి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం భక్తులు బోనాలతో ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీనృసింహస్వామి ఉత్సవాలు



కొడిమ్యాల: దర్శనానికి వచ్చిన భక్తులు



పెగడపల్లి: రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



మల్లాపూర్: ప్రత్యేక పూజల్లో భక్తులు



మేడిపెల్లి: జాతరలో పాల్గొన్న భక్తులు

కొడిమ్యాల: మండలంలోని నల్లగొండలో శ్రీలక్ష్మీనృసింహస్వామి రథోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పట్టెనామాలు, కోరమీసాలు సమర్పించుకుని లక్ష్మీనృసింహస్వామి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ ఈవో ఎ.మారుతి పాల్గొన్నారు.

ముగిసిన ఉత్సవాలు

పెగడపల్లి: మండలంలోని లింగాపూర్‌లో ఐదురోజులుగా నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా మహాపూర్ణాహుతి, నాగవెల్లి, ఏకాంతసేవ, సప్తస్వరాలు, స్వామివారి దర్శనం నిర్వహించారు. అనంతరం రథోత్సవం నిర్వహించారు.

లక్ష్మీనరసింహస్వామి, మల్లన్న జాతర

మేడిపెల్లి: మండలంలోని వెంకట్రావ్‌పేట్, కమ్మరిపేట్ గ్రామాల్లో ఆదివారం మల్లన్నస్వామి, ఒడ్యాడ్, రాగోజీపేట్ గ్రామాల్లో శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర నిర్వహించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, బీజేపీ నాయకురాలు తుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

మండలవ్యాప్తంగా జాతర

మల్లాపూర్: మండలంలోని పాతదాంరాజుపల్లి, గొర్రెపల్లి, కొత్తదాంరాజుపల్లి, వెంకట్రావ్‌పేట గ్రామాల్లో ఆదివారం శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో ఎంపీపీ కాటిపెల్లి సరోజన–ఆదిరెడ్డి దంపతులు, తహసీల్దార్ రవీందర్, ఎస్సై నవీన్‌కుమార్, వైస్ ఎంపీపీ గౌరు నాగేష్ పాల్గొన్నారు.

మానాలలో రథోత్సవం

మల్యాల: మండలంలోని మానాల నల్లగుట్ట శ్రీలక్ష్మీనర్సింహస్వామి రథోత్సవం నిర్వహించారు.

రైతు సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



ఉత్సవాల్లో జువ్వాజి కృష్ణారావు

మల్లాపూర్: రాష్ట్రవ్యాప్తంగా రైతులు ధరణి పోర్టల్‌తో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ధర్మపురి ఆలయ కమిటీ మాజీ చైర్మన్, పీసీసీ నాయకుడు జువ్వాజి కృష్ణారావు ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని వెంకట్రావ్‌పేటలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతర ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. మాజీ సర్పంచ్ మిట్టపెల్లి జలపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతు శేఖర్, వెంకట్రావ్‌పేట, వేంపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాజరెడ్డి, రఫీ, నాయకులు మరిపెల్లి మల్లయ్య, కోటగిరి ఆనంద్‌గౌడ్, తిరుమల గంగాధర్, రవి, సామంతుల సతీశ్, నానం రాకేశ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతర మహోత్సవాలు



వేంకటేశ్వర ఆలయంలో పల్లకీసేవ

కోరుట్లరూరల్: మండలంలోని గులాంపూర్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, సంగెం గ్రామ శివారులోని గుట్టపై ఉన్న శ్రీసీతారామస్వామి ఆలయంలో జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్పన్ అన్నం లావణ్య, సర్పంచులు నర్సయ్య, యాదగిరి అమ్మాయి, వైస్ ఎంపీపీ చీటి స్వరూపారాణి, ఆలయ ధర్మకర్త చీటి కమలాకర్‌రావు, కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, బీజేపీ నాయకులు జేఎన్ సునీత, నవీన్‌కుమార్, ఆర్‌ఐ రాజేందర్‌రావు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాలటౌన్: నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో రూ.41లక్షల నిధులతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1989 మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా ధరూర్‌క్యాంపు హౌసింగ్‌బోర్డు కాలనీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణంలో రూ.4కోట్లతో ప్రారంభించిన 77 పనులు పురోగతిలో ఉన్నాయని, పట్టణాభివృద్ధిలో భాగంగా మరో రూ.11కోట్లతో పలు అభివృద్ధి పనులను వారం రోజుల్లో ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బల్దియా చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ బోనగిరి నరేశ్, స్థానిక కౌన్సిలర్ వొద్ది శ్రీలత, పార్టీ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీశ్, కోదండ రామాలయం చైర్మన్ నరేశ్, నాయకులు సమ్మిండ్ల శ్రీనివాస్, బండారి నరేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు

జగిత్యాలటౌన్: ఆపి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల పావని ఆస్పత్రిలో ఆదివారం ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ నిరుపేదలైన 18 మందికి ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు చేశారు. శస్త్ర చికిత్సల అనంతరం రోగులను పరిశీలించి వారికి కావాల్సిన మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందజేశారు. డా.విజయ్‌కుమార్, వెల్దుర్తి సర్పంచ్ బుర్ర ప్రవీణ్‌గౌడ్, ఉపసర్పంచ్ హరీశ్, నాయకులు కూతురు శేఖర్ ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

రాయికల్: సీఎం కేసీఆర్ హయాంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని అయోధ్య సీతారామ ఆలయంలో రూ.10లక్షల వ్యయంతో కల్యాణ మండపానికి భూమిపూజ చేశారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సర్పంచులు జీవన్‌రెడ్డి, ముత్తయ్య గౌడ్, ఎంపీటీసీ భారతిరవీందర్, నాయకులు తలారి రాజేశ్, కొండల్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, నర్సయ్య పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహావిష్కరణలో డాక్టర్ వికాస్‌రావు దంపతులు

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాలలో ఏర్పాటు చేసిన అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన ప్రతిమ ఆసుపత్రి ప్రముఖ వైద్యుడు చెన్నమనేని వికాస్‌రావు–దీప దంపతులు రూ.5లక్షలు వెచ్చించి అభయాంజనేయస్వామి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయించినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రత్యేక పూజలు చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గడీల గంగప్రసాద్, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రావు, ఎద్మల వినోద్‌రెడ్డి, అజయ్‌రావు, గంగాధర్, మల్యాల మారుతి, జలందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, గాంధారి శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న వేణు

మెట్‌పల్లి: బీజేపీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయాలని పార్టీ పట్టణ ఇన్‌చార్జి శీలం వేణు కోరారు. ఈ మేరకు స్థానిక వాసవీ గార్డెన్‌లో ఆదివారం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 నుంచి 21వ తేదీ వరకు స్ట్రీట్‌కార్నర్ మీటింగ్‌లు ఉంటాయని, వీటిని విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్, ఇల్లెందుల శ్రీనివాస్, గుంటుక సదాశివ్, దొనికెల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రీట్‌కార్నర్ సమావేశాలు విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మదన్‌మోహన్

రాయికల్: స్ట్రీట్‌కార్నర్ సమావేశాలు విజయవంతం చేయాలని బీజేపీ అసెంబ్లీ కన్వీన ర్ చిలకమర్రి మదన్‌మోహన్ కోరారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని కొత్తపేటలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మదన్‌మోహన్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా పార్టీ కార్యకర్తలు తీసుకెళ్లాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు అన్నవేని వేణు, ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్, నాయకులు లక్ష్మీనారాయణ, కోల శంకర్, రాము, సంకోజి శేఖర్, రవి, సురేశ్, రాజలింగం, రాజశేఖర్‌గౌడ్, సీనియర్ నాయకులు పడాల తిరుపతి, గంగాధర్, ఉడుత రవీందర్, గంగారెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవాల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశావహుల సందడి



ఉత్సవాల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశావహులు గోలి మోహన్, లోక బాపురెడ్డి, వికాస్‌రావు

కథలాపూర్: ఈ ఏడాది అసెంబ్లీ సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కథలాపూర్ మండలం తాండ్ర్యాల, కలిగోట గ్రామాల్లో ఆదివారం జరిగిన జాతర ఉత్సవాల్లో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న ఆయా పార్టీల ఆశావాహులు సందడి చేశారు. ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ 20 క్వింటాళ్ల బియ్యం తాండ్ర్యాలలో జరిగిన ఉత్సవాలకు అందించారు. బీఆర్‌ఎస్ నుంచి టికెట్ ఆశిస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బీజేపీ నుంచి టికెట్ ఆశిస్తున్న చెన్నమనేని వికాస్‌రావు, తుల ఉమ, కొడిపెల్లి గోపాల్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత ఆది శ్రీనివాస్ అనుచరులతో పూజల్లో పాల్గొన్నారు.

రాజారంపల్లిలో మినీ జాతర



మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

వెల్గటూర్: ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో సమ్మక్క, సారలమ్మ మినీ జాతర జరుగుతోంది. ఆలయ కమిటీ చైర్మన్ శైలేందర్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీ గాజుల మల్లేశం ఆధ్వర్యంలో జరుగుతున్న జాతరలో భక్తులు మొక్కులు సమర్పించుకుంటున్నారు.

సంక్షిప్త వార్తలు

✦ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కొడిమ్యాల: మండలంలోని రాంసాగర్‌లో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి, నూతన నిర్మాణాన్ని ప్రారంభించారు. సర్పంచ్ నీలగిరి మాధవి, నాయకులు గంగారావు, బల్కం మల్లేశం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

✦ అల్లీపూర్‌లో ఉచిత వైద్యశిబిరం

రాయికల్: మండలంలోని అల్లీపూర్‌లో అర్జున్ పిల్లల ఆసుపత్రిలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచ్ గంగారెడ్డి, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ రాజలింగం, నాయకులు బాలశేఖర్, మహేశ్, శ్రీహరి, ఆర్‌ఎంపీ వైద్యులు మోర వెంకటేశ్వర్లు, నాగభూషణం, ధనుంజయ్ పాల్గొన్నారు.

✦ ఆలయంలో పౌర్ణమి వేడుకలు

మల్యాల: మండల కేంద్రంలోని శ్రీదత్తసాయి ఆలయంలో ఆదివారం పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు జితేందర్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.